క్లుప్తంగా

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



కారంచేడు ఎంపీడీఓ విజయలక్ష్మిని అభినందిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు

కారంచేడు: రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్ని రకాల సంక్షేమ పథకాలను పేద ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా పని చేయనున్నట్లు ఎంపీడీఓ డి. విజయలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె చిన గంజాం మండలం నుంచి కారంచేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు (ఎఫ్ ఏసీ) తీసుకున్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ దండా చౌదరిబాబు, మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్‌అహ్మద్, ఆదిపూడి మాజీ సర్పంచ్ కారుమూడి సుబ్బారెడ్డి, చల్లా అప్పిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామన్నారు. కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, గ్రామ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

బల్లికురవ: మండలంలోని కొణిదెన సచివాలయ పరిధిలో గురువారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ చింతల పేరయ్య బుధవారం తెలిపారు. రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు జయప్రదం చేయాలని కోరారు.

ఎండల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

అద్దంకి రూరల్: పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోదేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఎన్. జయచంద్రరావు అన్నారు. బుధవారం మండలంలోని కొత్తరెడ్డి పాలెం గ్రామంలో వేసవి తట్టుకునే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జయచంద్ర మాట్లాడుతూ శరీరాన్ని డీహైడ్రేషన్ నుంచి తట్టుకునేలా ఓఎస్ఆర్ ద్రావణాన్ని తీసుకోవాలన్నారు. ఆరోగ్య విస్తరణాధికారి నీలం రామకోటేశ్వరరావు, ఆరోగ్య పర్యవేక్షకులు డి. సంపతకుమారి, డి. నాగమోహన్‌రావు, ఆరోగ్య కార్యకర్త ఎస్ యేసమ్మ, ఆషాలు పాల్గొన్నారు.

దేశాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోదీ

చీరాల రూరల్ : దేశ ప్రజ ఉమ్మడి ఆస్తిగా ఉన్న బ్యాంకులను, ప్రజలు కట్టిన పన్నులతో నిర్మించిన ప్రభుత్వ రంగ పరిశ్రమలను, వాడరేవులను, చివరకు అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. బడా కార్పొరేట్లకు దోచిపెడుతున్నాడని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట సుబ్బయ్య అన్నారు. బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పట్టణంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. దేశానికి మూల స్తంభంగా ఉన్న రాజ్యాంగంలో పొందుపరచిన ప్రజా స్వామ్యం, లౌకికవాదం, సామాజిన న్యాయం వంటి గొప్ప విలువలను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం నిధులు, రైల్వే జోన్‌లు, రాజధాని నిధులు, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తానని నేటి వరకు అమలు చేయలేదన్నారు. సీపీఎం నాయకురాలు రమాదేవి, సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, మేడా వెంకట్రావు, బత్తుల సామ్యూల్, చిరుమల ప్రకాష్‌బాబు, అచ్యుతుని బాబురావు, దుర్గాప్రసాద్, సాంబశివ రావు, గంగయ్య, ఎన్. బాబురావు, పి. కొండయ్య, వసంతరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పాల్ హారీస్ జయంతి

అద్దంకి రూరల్: రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో రోటరీ సెక్రటరీ చిన్ని మురళీ కృష్ణ కార్యాలయంలో బుధవారం రోటరీ ఫౌండర్ పాల్ హారీస్ 155 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాల్‌హారీస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీక్లబ్ ప్రపంచ వ్యాప్తంగా 200 పైగా దేశాల్లో విస్తరించి ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో కోశాధికారి, తమ్మన శ్రీనివాసరావు, విద్వాన్ జ్యోతి చంద్ర మౌళి, జాగర్లమూడి శివకుమారి, కొల్లా భువనేశ్వరీచప్పిడి వీరయ్య, పీఎల్‌బీ నరసింహారావు, మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.



పాల్ హారీస్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

ఒంటరి పోరులో జగన్‌దే విజయం

- రాష్ట్ర శాప్‌నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణ చైతన్య



మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను చూపుతున్న గ్రామస్తులు, చైతన్య

అద్దంకి: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ చేసే ఒంటరి పోరులో జగన్‌మోహన్‌రెడ్డిదే విజయమని మరలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కొలువు తీరడం ఖాయమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం సంతమాగులూరు మండలంలోని సజ్జాపురం గ్రామంలో మా నమ్మకం జగనన్న స్టిక్కర్‌ను అంటించి ఎవరి పాలన ఎలా ఉందో ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. చైతన్య మాట్లాడుతూ ఒకవైపు ప్రజా సంక్షేమ పథకాలు, మరో వైపు పరిపాలన వికేంద్రీకరణ కోసం మూడు రాజధానులను ఏర్పాటు చేయడం ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. అన్ని ప్రాంతాలు బాగుండాలనే ప్రజాభిప్రాయం మేరకే వికేంద్రీకరణ చేయబోతున్నారన్నారు. గతంలో హైదరాబాదు రాజధానిగా ఉన్న సమయంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు అభివృద్ధి చేసినా ఉపయోగం లేకుండా పోయిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రతిపక్షాలు కొత్త రాగం అందుకుని ఏదో తప్పు చేస్తున్నారనే ధోరణిలో మాట్లాడటం వలన కలిగే ప్రయోజనం ఏమీ లేదని చెప్పారు. అందరూ మరలా సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకునేందుకు సహాయం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాచిన చెంచుగరటయ్య, మండల నాయకులు, జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

దగ్గుబాడు (కారంచేడు): గ్రామాల్లో ప్రతి ఇంటా జగనన్నే మా నమ్మకం కార్యక్రమం ముమ్మరంగా సాగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల జేసీఎస్ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీకాంత్ అన్నారు. బుధవారం కారంచేడు, దగ్గుబాడు గ్రామాల్లోని మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడారు. గ్రామాల్లోని ప్రతి ఇంటింటికీ అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ వారి మనోభావాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటిలోనూ జగనన్న పాలన మళ్ళీ రావాలని కోరుతున్నారన్నారు. అందుకు కారణం గత ప్రభుత్వాల్లో ఎన్నడూ చూడని అభివృద్ధి, సంక్షేమం చూస్తున్నామనే సంతోషం ప్రతి ఒక్కరిలో కనిపిస్తోందన్నారు. మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్ అహ్మద్, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన కారంచేడు కాలువ సెంటర్ ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో దగ్గుబాటి రామకృష్ణ, యార్లగడ్డ పాపారావు, గర్నెపూడి ప్రసాద్, దగ్గుబాటి సుధాకర్, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.



రేణింగవరంలో మా నమ్మకం నువ్వే జగన్

యద్దనపూడి: మండలంలో నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఆయా గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి పథకాలను, చంద్రబాబు పాలనకు, జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఉన్న తేడాను వివరించారు. మండలంలోని పూనూరు, యనమదల, యద్దనపూడి, గ్రామాల్లో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించటంతో పాటు కరపత్రాలను అందిస్తూ అభిప్రాయ సేకరణ చేపట్టారు. అనంతరం జగనన్న స్టిక్కర్లను ఇంటి గోడలపై అంటించారు.

ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు

జె. పంగులూరు: వైఎస్సార్ సీపీ పాలనలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఏపీ శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం రేణింగవరంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వద్ద వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ, వారికి అందుతున్న సంక్షేమ పథకాలు, వారి సమస్యలను తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల అనుమతితో కృష్ణచైతన్య లబ్ధిదారుల ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టికర్ అంటించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అంతా జగనన్న వెంటనే ఉందని, జగనన్ననే నమ్ముతుందని తెలిపారు. ముందుగా రేణింగవరం సచివాలయంలో రైతులకు జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలను అందించారు. సర్పంచ్ హరిప్రసాద్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిణి వెంకటసుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఓబులరెడ్డి, గాదే బ్రహ్మారెడ్డి, అంజనేయులు. భూమా హరిప్రసాద్‌రెడ్డి, రవి, సుబ్బారెడ్డి, ఆదాం, సుబ్బారావు, సింగయ్య పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: గడపగడపలోనూ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి మండలంలోని గ్రామాల్లో విశేష స్పందన లభిస్తోందని మండల జేఎస్ఇన్ ఇన్‌చార్జి ఇస్తర్ల వెంకటరావు అన్నారు. గురువారం ధేనువుకొండలో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ ప్రెసిడెంట్ రాంరెడ్డి ఆదిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు సుధాకరరెడ్డి, అమ్మన్న, బి. కళ్యాణి, స్థానిక నాయకులు శ్రీకాంత్, హరిబాబు, రామకృష్ణ గ్రామ నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని శంఖవరప్పాడులో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ స్టిక్కర్లు అంటించారు.



కారంచేడుదగ్గుబాడులో ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్న గృహ సారథులు



యద్దనపూడి: పూనూరులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అద్దంకి: ధేనువుకొండలో బ్రోచర్లు అందజేస్తున్న ఇస్తర్ల వెంకటరావు, స్థానిక నాయకులు

పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు



చీరాల: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న కరణం వెంకటేష్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

చీరాల: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం చీరాల మండలం రామకృష్ణాపురం సచివాలయ పరిధిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వెంకటేష్‌తో పాటు నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి హాజరై ఇంటింటా వైఎస్సార్ సీపీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలు, రాజకీయ పార్టీలను చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రతి కుటుంబానికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజాబలంతో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనేది సీఎం ఆశయమన్నారు. ప్రజలకు సమస్యలేమైనా ఉంటే వాటిని కూడా సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నవరత్నాల పథకాలను అర్హులంతా సద్వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం వార్డులోని ప్రతి గడపకు వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని తగు పరిష్కారం చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. వార్డులోని ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన లబ్ధిదారులను కలిసి వారితో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందించారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు బొనిగల జైసన్‌బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, ఎంపీటీసీ గోలి నాగరాజు, ఏపీఎం సుబ్బారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కరణం, వెంకటేష్‌ను కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



ఎమ్మెల్యే కరణం బలరాంను శాలువాతో సత్కరిస్తున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వెంకటేష్ జ్ఞాపిక అందిస్తున్న ఎమ్మెల్సీ

చీరాల: ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా విజయం సాధించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బుదవారం చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తిని, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు చీరాల నియోజకవర్గంలో కృషి చేసిన ఎమ్మెల్యే కరణం బలరాం, వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వెంకటేష్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులున్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

మున్సిపాలిటీలోని 29 వార్డులో చేస్తున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఆదేశించారు. 29వ వార్డులో చేస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం వార్డులోని ముద్దల బజారులో తయారుచేసే వేరుశనగ చిక్కీల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, డీఈ ఐసయ్య, కౌన్సిలర్ అనీల్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి వైపు పయనిద్దాం

- చినగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి
- సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చ



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి

చినగంజాం: రాజకీయ వివాదాల జోలికి పోకుండా ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తూ ముందుకు పయనించాలని చినగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి కోరారు. బుధవారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కె. స్వరూపరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల పరిధిలోని వ్యవసాయం, వైద్యం, సాగునీరు, తాగునీరు, విద్య, అంగన్‌వాడీ, పంచాయతీ రాజ్, వైఎస్సార్ కేపీ, ఉపాధి హామీ, పశువైద్యం, ఆర్టీసీ, తదితరశాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులు, అమలైన పనులు, అమలు కావాల్సిన పనుపై చర్చించారు. జగనన్న కాలనీకి సంబంధించి అంతర్గత రోడ్లు వేసినందుకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకొని వెళ్ళి పరిష్కారం చూపాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో హౌసింగ్ ఏఈ రాజశేఖర్ అధికారుల దృష్టికి తీసుకెళతానన్నారు. సాగు నీటికి సంబంధించి పెదగంజాం కొమ్మమూరు కాలువ పరిధిలో 50 ఎకరాల్లో వేరుశనగ పంట వేశామని దానికి సాగు నీరు కావాలని పెదగంజాం సర్పంచ్ నక్కల కృష్ణ సభ దృష్టికి తీసుకొని వచ్చారు. చింతగుంపల, గొనసపూడి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఎంపీపీ కోరారు. మోటుపల్లి పంచాయతీ పరిధిలో 15 కరెంటు స్తంభాలు వేయాలని ఎంపీటీసీ కొండూరి గోవింద్ కోరగా.. పంచాయతీ తీర్మానం చేయిస్తే ఉన్నతాధికారులకు పంపి సమస్యను పరిష్కరిద్దామని ఏఈ గణ నారాయణ అన్నారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా అనాథ బాలలకు రూ. 4 వేలు ప్రభుత్వం అందజేస్తుందని పంచాయతీల్లో సమాచారం అందించి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా చూడాలని అంగన్ వాడీ సూపర్ వైజర్ తబిత కోరారు. కార్యక్రమంలో ఏఈలు దాసు, రాజశేఖర్, వైద్యాధికారులు కీర్తి, విజయభాస్కర్, ఏపీఓ రేణుక, ఏపీఎం అంజిబాబు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆమంచి వెంకట సుబ్బారావు, కె. గోవింద్, ఎస్. పద్మప్రియ, రాంబాబు, వైస్ ఎంపీపీ ప్రసన్న, కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్‌షా, మండల స్థాయిలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో కృష్ణ చైతన్య



ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న కృష్ణచైతన్య



పర్చూరు: పేదలకు బట్టలు పంపిణీ చేస్తున్న ఆమంచి, ముస్లింలు

జె.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు ముస్లిం కాలనీలో బుధవారం జరిగిన ఇఫ్తార్ విందులో శాసన సభ్యులు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బాచిన చెంచుగరటయ్య, ఏపీ శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మత్త పెద్దలు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులున్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

అద్దంకి రూరల్: రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో పరిమళ ఫౌండేషన్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి సౌజన్యంతో బుధవారం రాత్రి స్థానిక దర్శిరోడ్‌లోని మక్కా మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ హిందూ, ముస్లింలల ఐక్యతకు విందు దోహదపడతాయారు. రోటరీ ప్రెసిడెంట్ సందిరెడ్డి శ్రీనివాసరావు, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, జ్యోతి చంద్రమౌళి, ఊటుకూరి రామకోటేశ్వర రావు, కొల్లా భవనేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న రోటరీ క్లబ్ సభ్యులు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఇన్‌చార్జ్ ఆమంచి

పర్చూరు (చినగంజాం): ఇఫ్తార్ విందులో నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ బుధవారం పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. నిరుపేదలకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్విహంచారు. కె. హరిబాబు, ఎస్‌కే అహ్మద్ బాషా, ఖాజావలి,బాజీ, కె. నాగేశ్వరరావు, లంకాశివ,జంగా అనిల్, కూరాకుల ఇస్సాక్, ఆకుల హేమంత్, ఎస్‌కే బాష, గాదె సురేష్, వై తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

సర్దార్ గౌతు లచ్చన్న సేవలు మరువలేనివి



గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఐక్యవేదిక సభ్యులు

చీరాల రూరల్: సర్దార్ గౌతు లచ్చన్న సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. చీరాలలో గౌతు లచ్చన్న 17వ వర్థంతి కార్యక్రమాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, గౌడ సంఘ నాయకులు యనమల యానాదిరావు, నాశన రామకోటేశ్వరరావు, కర్పూరపు రమేష్, ఎనుమల వీరాస్వామి, దోసపాటి రామచంద్రరావు, లచ్చన్న వద్ద కార్యదర్శిగా పనిచేసిన బాల నరసింహారావు, తదితర నాయకులు పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని లచ్చన్న విగ్రహాలకు పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

మేదరమెట్ల: స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతి వేడుకలు ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండలంలోని కొరిశపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యుడు లక్ష్మణ్ స్వామి గౌడ్ మాట్లాడుతూ 21వయేట నుంచే స్వాతంత్రోద్యమంలో లచ్చన్న చురుకుగా పాల్గొన్నా రన్నారు. గాంధీజీ పిలుపు మేరకు ఉప్పు సత్యాగ్రహంలో లచ్చన్న కీలక పాత్ర వహించారన్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక సభ్యులు సర్దార్ ఖాన్, పేరం సతీష్ బాబు,ఆలీబాబా, గోలిరమణబాబు, హరి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఇ- చలానాలు చెల్లించాలి

చీరాల టౌన్: ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు, వాణిజ్య వాహనాలకు సంబంధించి విధించిన పెండింగ్ ఇ- చలానాలను నెలాఖరులోపు చెల్లించాలని చీరాల ట్రాఫిక్ ఎస్సై సాల్మన్‌రాజ్ తెలిపారు. 4782 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. చెల్లించని వాహనాల నివేదికలను కోర్టుకు అందజేస్తామని తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటాం



కోటపాడులో ఇళ్లను పరిశీలిస్తున్న కృష్ణచైతన్య

జె.పంగులూరు: కోటపాడులో అగ్ని ప్రమాద బాధితులను ఆదికుంటామని ఏపీ శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. మండల పరిధిలోని కోటపాడు గ్రామంలోని దళిత కాలనీలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు ఇళ్లు దగ్ధం కాగా.. బుధవారం కృష్ణచైతన్య పరామర్శించారు. పక్కా ఇళ్లు నిర్మిస్తామని భరోసా ఇచ్చారు మాజీ సర్పంచ్ వైఎస్సార్ సీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యాక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిణి వెంకటసుబ్బారావు, సుబ్బారెడ్డి.

అగ్ని ప్రమాదాల నివారణపై ప్రదర్శన

చీరాల టౌన్: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని వెంటనే నియంత్రించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం అగ్నిమాపక సిబ్బంది ప్రయోగాత్మకంగా వివరించారు. అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా బుధవారం స్థానిక ఏరియా వైద్యశాలలో ప్రదర్శన నిర్వహించారు. ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా నియంత్రించాలనేది ప్రయోగాత్మకంగా వివరిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక సహాయాధికారి తెలిపారు. హాస్పిటల్ వైద్యులు శేషుకుమార్, సుహాషిణి, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద ఓ వరం



మల్లాయపాలెంలో సూచనలిస్తున్న వైద్యాధికారి

బల్లికురవ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద విద్యార్థులకు ఓ వరమని గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి రమీజ్ అహ్మద్ అన్నారు. బుధవారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా పాత మల్లాయపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో పలు సూచనలు చేశారు. ముందుగా గ్రామంలో 113 మందికి మందులు అందజేశారు. సూపర్‌వైజర్ జి. శ్రీనివాసరావు, 104 సిబ్బంది విష్ణు, భావన, అనురాధ, పాఠశాల హెచ్ఎం ఎస్. ప్రభాకరరావు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
చీరాల డివిజన్
90101 55593 (చీరాల)
Office mail : sakshiongads@gmail.com